**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 18.02.2021

# వామన్‌రావు దంపతుల హత్యపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి
# హంతకులను కఠినంగా శిక్షించాలి

మంథని – పెద్దపల్లి ప్రధాన రహదారిపై వాహనదారులు, ప్రయాణీకులు అందరూ చూస్తుండగానే హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతులను కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేయడం తీవ్ర దిగ్భ్రాంతికరం. ఈ ఘటనను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

ఇసుక క్వారీయింగ్ అక్రమాలపై, రాజకీయ నాయకులు, పోలీసులు, ప్రభుత్వ అధికారుల తీరుపై వామన్‌రావు హైకోర్టులో కేసులు ఫైల్ చేసి వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామ వివాదాలు, వామన్‌రావు మరణ వాగ్మూలం, ఫోన్ ఆడియో రికార్డును బట్టి చూస్తే టీఆర్ఎస్ నాయకులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డట్టు అర్థమవుతోంది. ఈ హత్యలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి